విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పాఠశాలల తనిఖీలో జనగామ ఆర్డీవో గోపీరాం

బచ్చన్నపేట కేజీబీవీలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జనగామ ఆర్డీవో గోపీరాం

బచ్చన్నపేట/తరిగొప్పుల/ స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 30 : ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జనగామ ఆర్డీవో గోపీరాం అన్నారు. శనివారం బచ్చన్నపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించి వంటలను తనిఖీ చేశారు. కూరగాయలు, బియ్యం స్టాకు వివరాలను అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. అనంతరం గోపీరాం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కాదని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు వస్తున్న విద్యార్థులకు లోటు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎస్‌వోపై ఉందన్నారు. తాగునీటి వసతి కల్పించి, విద్యార్థులు ఆనారోగ్యం బారిన పడకుండా వైద్య పరీక్షలు చేయించాలన్నారు. తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో మల్లికార్జున్, ఎస్సై హమీద్, ఎంఈవో ఇర్రి వెంకట్‌రెడ్డి, కస్తూర్బా ఎస్‌వో గీత, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి పాల్గొన్నారు. మరోవైపు తరిగొప్పులలోని కేజీబీవీని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి తనిఖీ చేశారు. అన్నం, కూరగాయలు ఎలా వండారో పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్, కార్యదర్శి భాగ్యలక్ష్మి, సునీత పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి శివారులోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను ఆర్డీవో డీఎస్ వెంకన్న శనివారం తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతులను పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

స్టేషన్ ఘన్‌పూర్/బచ్చన్నపేట, నవంబర్ 30 : వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ యూనస్ మాట్లాడుతూ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. దీంతో కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురవుతున్నారన్నారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారకుంటే ఐక్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సాయి, మహి, ఆరజు పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలంలో పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు బంద్ చేయించారు. మండల కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన భోజనం, అందించడంలో సర్కారు విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, అఖిల్, నిఖిల్ ముఖేశ్, యుగందర్, సూర్య పాల్గొన్నారు.

కేజీబీవీలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆహ్వానం

చిల్పూరు, నవంబర్ 30 : మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో హిందీ, ఫిజిక్స్ సబ్జెక్టులను బోధించుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషలాఫీసర్ ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో కోరారు. బోధనలో అభ్యర్థులకు అనుభవం ఉండాలని, గౌరవ వేతనంగా హిందీకి రూ.18 వేలు, ఫిజిక్స్‌కు రూ.23 వేలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

తాత్కాలిక పీఈటీ పోస్టుకు ..

నర్మెట, నవంబర్ 30: మండలంలోని మాన్‌సింగ్‌తండాలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో తాత్కాలికంగా పీఈటీగా పనిచేసేందుకు మహిళా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ రజిత తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులకు యూజీసీ, బీపెడ్ అర్హత ఉండాలని, ఆసక్తిగల వారు సోమవారం ఉదయం 9 గంట వరకు హాజరుకావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Senior Business Development Manager with Hospital Exeperience for a Reputed Hospital. Cont: 9347483888
NTW-000

★Wanted Assistant Doctors, Accountants, Front Office, Executive, Insurance Executives, Lift Boys, for a Reputed Hospital Cont: 9949499959, 7337222112
NTW-000

★Next VV Marketers Private Limted. We are hiring Solar Technicians. Quali: ITI/Diploma, Experience Freshers also can apply. Cont: 9618290901.
NTW-000

CHANGE OF NAME

I, **Botla Hepshiba Rani** (New name) previously called **D. ephceeba Rani** (old name) R/o H.No. 4-6-115/1, Dharmakncha, Jangaon-506167. TG, India and solemnly declare.

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

BUSINESS OFFER

★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అటకెక్కిన అభివృద్ధి పనులపై ఆగ్రహం

- టెండర్లు పూర్తయినా చేయరా?
- జనగామ మున్సిపల్ కౌన్సిల్‌లో సమస్యలపై సభ్యుల మండిపాటు
- పార్టీలకతీతంగా కమిషనర్‌ను నిలదీత

చైర్‌పర్సన్ పోడియం వద్ద కమిషనర్‌ను నిలదీస్తున్న కౌన్సిలర్లు

జనగామ, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ) : 'టెండర్లు పూర్తిచేసినా అభివృద్ధి పనులు ప్రారంభించడంలేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా వార్డుల్లో ఏమీ చేయలేక తాము ప్రజల్లో తలెత్తుకొని తిరగలేక పోతున్నాం.. వీధుల్లో లైట్లు వెలగ చీకట్లు కమ్ముకుంటున్నాయి..' అని అధికార కాంగ్రెస్ సహా బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు మున్సిపల్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన జనగామ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులు, శానిటేషన్ నిర్వహణ, వీధిలైట్లు, అప్పటికప్పుడు చేరుస్తున్న అదనపు ఎజెండా అంశాలపై పలువురు సభ్యులు చైర్‌పర్సన్ పోడియం వద్దకు వెళ్లి కమిషనర్‌ను నిలదీశారు. కౌన్సిల్ ఎజెండాలో ఎన్ని అంశాలున్నాయో, టేబుల్ ఎజెండాలో అంతకంటే ఎక్కువ చేర్చడం ఎంతవరకు సమంజసమని బీజేపీ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా ప్రశ్నించారు. సభ్యుల అమోదంతో ఎజెండా అంశాలు సిద్ధం చేసిన తర్వాత అత్యవసరం అయితే మాత్రమే పొందుపర్చాల్సిన టేబుల్ ఏజెండాను అధికారులు ఇష్టారీతిగా చేర్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో వీధిలైట్ల నిర్వహణ గతంలో ప్రైవేట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చిన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఇప్పుడు సంస్థ గడువు ముగియడంతో మున్సిపల్ సంబంధిత విభాగం పట్టించుకోవడం లేదని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో శిథిలావస్థలో ఉన్న మున్సిపల్ మడిగల కూల్చివేతపై పలువురు సభ్యులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయగా, వాటి స్థితిగతులు పరిశీలించి అధికారులు నిర్ణయం తీసుకుంటారని చైర్‌పర్సన్ జమున స్పష్టం చేశారు. మారబోయిన పాండు, వంగాల కళ్యాణి, గుర్రం భూ లక్ష్మి, వాంకుడోత్ అనిత, పగిడిపాటి సుధా తదితరులు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయినా ప్రారంభించడంలో అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని నిలదీశారు. బండ పద్మ, ఉడుగుల శ్రీలత, పేర్ని స్వరూప, మల్లేశ్, రాంచందర్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది కొరతతో వార్డుల్లో చెత్తచెదారం పేరుకుపోతున్నదని, దీంతో ప్రజలకు తాము సమాధానం చెప్పలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కోతులు, కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ చంద్రమౌళి, మేనేజర్ రాములు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోపయ్య, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ధర్మకంచ మినీస్టేడియంలో సీఎం కప్ పోటీలకు ఏర్పాట్లు

స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న పింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, నవంబర్ 30 : జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో 'సీఎం కప్' పోటీల నిర్వహణకు ఏర్పాట్లను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ పరిశీలించారు. క్రీడా ప్రాంగణాన్ని సమాంతరంగా చదును చేయాలని అధికారులకు సూచించారు. చెత్తాచెదారం లేకుండా శుభ్రం గా ఉంచాలని పేర్కొన్నారు. తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. డిసెంబర్ 7, 8 తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయి, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో పోటీలుంటాయని పింకేశ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఆరోగ్యంకు అంబేద్కర్ ఫెలోషిప్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 30 : మండల కేంద్రానికి చెందిన రడపాక ఆరోగ్యంకు అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును ప్రకటించారు. ఢిల్లీలో జరిగిన జాతీయ దళిత సాహిత్య అకాడమీ 40వ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డును ఆరోగ్యం కు ప్రకటించినట్లు అకాడమీ అధ్యక్షుడు ఎన్ సుమనాక్షర్ తెలిపారు. డిసెంబర్ 9న డిల్లీలో జరిగే కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేస్తారని ఈ సందర్భంగా ఆరోగ్యం విలేకరులకు తెలిపారు.

పౌరుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

పౌరహక్కుల దినోత్సవంలో అధికారులు, పలువురు వక్తలు

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రవీందర్

కూనూరులో మాట్లాడుతున్న డీటీ ఖాసీంనాయక్

నర్మెట/జఫర్‌గఢ్/చిల్పూరు/బచ్చన్నపేట/లింగాలఘనపురం/దేవరుప్పుల, నవంబర్ 30: ప్రతి నెలా చివరి శనివారం నిర్వహించే పౌరహక్కుల దినోత్సవాన్ని నర్మెట మండలంలోని గండిరామవరంలో నిర్వహించారు. తహసీల్దార్ కేవీ రామానుజాచారి మాట్లాడుతూ పౌరులకు ఉండే హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. వీటిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం సమావేశాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరవింద్ పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం కూనూరులో డీటీ ఖాసీంనాయక్, ఆర్ఐ విష్ణువర్ధన్ పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన్, కానిస్టేబుల్ పోలీస్ రాజు పాల్గొన్నారు. చిల్పూరు మండలం నష్కల్‌లో పౌరహక్కులపై తహసీల్దార్ సరస్వతి, ఆర్ఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. రాజ్యాంగంలోని హక్కులను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమేశ్, ఏఎస్సై జయకుమార్, మాజీ సర్పంచ్ స్వప్న, వెంకటేశ్ పాల్గొన్నారు. బచ్చన్నపేటలోని జీపీ వద్ద ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవంలో ఆర్డీవో గోపీరాం మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. లింగాలఘనపురంలో జరిగిన సమావేశంలో తహసీల్దార్ రవీందర్ మాట్లాడారు. ఎవరైనా వివక్ష చూపితే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఎంఈవో విష్ణుమూర్తి, ఏపీఎం శంకరయ్య, జిల్లా మానిటరింగ్ సభ్యుడు రాగల్ల ఉపేందర్, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం కడవెండికిలో జరిగిన సమావేశంలో స్థానికుడు కత్తుల సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని పౌరుల హక్కులకు భంగం వాటిల్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఆర్ఐ రాజు, కానిస్టేబుల్ మసూద్, పంచాయతీ కార్యదర్శి పాండు పాల్గొన్నారు.

లగచర్ల లంబాడా బిడ్డల పోరాటం ఆదర్శనీయం


మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకుడు రాజేందర్‌నాయక్

జనగామ చౌరస్తా, నవంబర్ 30 : లగచర్ల ఫార్మా ఫ్యాక్టరీ ప్రతిపాదనను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసుకునేలా ఐక్యంగా పోరాడి విజయం సాధించిన లంబాడా బిడ్డలు యావత్ జాతికి ఆదర్శం అని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కొర్ర రాజేందర్‌నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి గిరిజన విద్యార్థి సంఘం, లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేందర్‌నాయక్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి, సోదరుడు తిరుపతిరెడ్డి అమాయక లగచర్ల లంబాడ బిడ్డలకు చెందిన భూములను బలవంతంగా లాక్కోవడానికి పోలీసులతో భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి చివరికి విజయం సాధించడం హర్షణీయం అని పేర్కొన్నారు. కౌన్సిలర్ వాంకుడోత్ అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, నాయకులు అజ్మీరా స్వామినాయక్, లకావత్ నరేశ్, కొమురెల్లి, హరి, రవి, జితేందర్‌నాయక్ పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి

జఫర్‌గఢ్, నవంబర్ 30 : మండల కేంద్రంలోని వడ్డెగూడెం ఎస్సీ కాలనీకి చెందిన రైతులు తమ భూములను పట్టా చేయించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. ఈ మేరకు శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసం లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాగు చేస్తున్న తమ భూములకు నేటికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీహరి ఆర్డీవో డీఎస్ వెంకన్నకు ఫోన్ చేసి రైతుల సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. భూముల పట్టా సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుల్లా మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య, మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల బాబు, తాటికాయల రాజేందర్, మొగిలి, కుల్లా రాజు పాల్గొన్నారు.

సదరం శిబిరానికి స్లాట్ బుక్ చేసుకోవాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 30 : దివ్యాంగుల సదరం శిబిరానికి మీ సేవ కేంద్రాల ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి ఎన్ వసంత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యూవల్స్ 140, కొత్త వారు 90 మందికి అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 10, 12 తేదీల్లో ఆర్థోపెడిక్ రెన్యూవల్స్ 70, ప్రెష్ 30 ఉన్నట్లు తెలిపారు. 17వ తేదీన దృష్టిలోపం సంబంధించి రెన్యూవల్స్ 10, ప్రెష్ 15 ఉన్నాయని పేర్కొన్నారు. 20వ తేదీన మానసిక లోపం వారికి ఎంఐ రెన్యూవల్ 15, ప్రెష్ 10 ఉన్నాయని పేర్కొన్నారు. ఎంఆర్ రెన్యూవల్స్ 15, ప్రెష్ 15 ఉన్నట్లు తెలిపారు. 27వ తేదీన వినికిడి లోపం ఉన్నవారికి రెన్యూవల్స్ 30, ప్రెష్ 20 ఉన్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 8008202287 లేదా 8008200945లో సంప్రదించాలని ఆమె సూచించారు.

కార్పొరేట్ సంస్థలకు సీఎం రేవంత్‌రెడ్డి దాసోహం : ఎంసీపీఐ (యూ)

సమావేశంలో మాట్లాడుతున్న గాదగోని రవి

పాలకుర్తి, నవంబర్ 30: కార్పొరేట్ సంస్థలకు సీఎం రేవంత్‌రెడ్డి దాసోహంగా మారి రైతులకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్నారని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశాల అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కమిషన్ల కోసమే తన సొంత నియోజక వర్గమైన కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఫార్మా కంపెనీని ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. లగచర్లలో రైతుల నుంచి మూడు వేల ఎకరాల భూమిని లాక్కోవడం బాధకరమన్నారు. పరిశ్రమల స్థాపనకు తాము వ్యతిరేకం కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు భరోసాలో రెండు విడతల నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తున్నారని రవి ఆరోపించారు. ప్రభుత్వ చేతగాని తనంతోనే గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని ఆరోపించారు. వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గడ్డం నాగార్జున, వనం సుధాకర్, గోనె కుమారస్వామి, గుగులోత్ అరుణ్, కుంబ సుకన్య, వస్కుల మట్టయ్య, ఎం హంసారెడ్డి, మంద రవి, పెద్దారపు రమేశ్, ఎస్‌కే నజీర్, చంద్రయ్య, జాబర్ నాయక్, వంగాల రాగసుధ, సావిత్రి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలా.. దగాకోరులకు నిలయాలా..?

- ధాన్యం తూకాల్లో మోసం
- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
- సివిల్ సప్లై, రెవెన్యూ శాఖల అధికారులపై రైతుల ఆగ్రహం

ఈరవెన్ను కొనుగోలు కేంద్రంలో ఆగ్రహంతో లారీని ఆపిన రైతులు

తహసీల్దార్‌తో రైతుల వాగ్వాదం

పాలకుర్తి, నవంబర్ 30: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించి ఆదుకోవాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తూకంలో మోసం జరుగుతున్నా స్పందించకపోవడంపై ఆందోళన చెందుతున్నారు. సాక్షాత్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాలను సైతం సివిల్ సప్లై రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు భేఖాతర్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఈరవెన్నులో తొర్రూరు(జే) పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు బోనస్ ఇస్తుందని ప్రకటించడంతో రైతులు ఆశ పడి కాంటాలు పెడుతున్నారు. మద్దతు ధర, బోనస్ దేవుడెరుగు గానీ సెంటర్ నిర్వాహకులు రైతులను నట్టేట ముంచుతున్నారని గ్రామానికి చెందిన రైతు ఈదునూరి మదార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ధాన్యం బస్తా 41 కిలోలు కాంటా పెట్టాల్సి ఉండగా ఈరవెన్ను కొనుగోలు కేంద్రంలో గత పది రోజుల నుంచి 42 కిలోలు కాంటా పెడుతున్నారని పలువురు రైతులు ఆరోపించారు. పది లారీలు 42 కిలోల కాంటా చొప్పున వెళ్లాయని తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం ఈరవెన్ను కొనుగోలు కేంద్రంలో 42 కిలోలు కాంటా పెడుతుండగా రైతులు గుర్తించి ఆందోళనకు దిగారు, లారీని ఆపి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో తహసీల్దార్ శ్రీనివాస్ కొనుగోలు కేంద్రానికి వెళ్లి విచారణ జరిపారు. తహసీల్దార్‌తో రైతులు గొడవకు దిగారు. ఇటీవల ముత్తారం, అయ్యంగారిపల్లిలో కూడా 41 కిలోల 300 గ్రాముల వరకు కాంటా పెట్టగా నిర్వాహకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని సెంటర్లలో ఫుల్ బాటిల్ మందు ఇస్తే, మరికొన్ని చోట్ల బస్తాకు రూపాయి ఇస్తే కాటాలు వేస్తున్నారని ఆ రోపణలొస్తున్నాయి. రైస్‌మిల్లుల యజమానులు కూడా ధాన్యంలో కోత పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ పరిశీలించి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఉద్యమ స్ఫూర్తిని చాటిన 'దీక్షా దివస్'

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి

మాట్లాడుతున్న పల్లా సుందరరాంరెడ్డి

దేవరుప్పుల, నవంబర్ 30: జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షాదివస్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ వచ్చిందని, అనాటి ఉద్యమ స్ఫూర్తి కనిపించిందని పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దీక్షాదివస్‌కు పార్టీ శ్రేణులు వేలాదిగా స్వచ్ఛందంగా తరలిరావడంతో ఉద్యమ రోజులు గుర్తుకు వచ్చాయన్నారు. మండలం నుంచి వందలాది వాహనాల్లో వేలాది మంది కార్యకర్తలు జనగామకు కదిలిరాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రసంగం కార్యకర్తల్లో జోష్ నింపిందన్నారు. ఓవైపు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులందరికీ పంట రుణాల మాఫీ కాలేదని, రైతుభరోసాలో పంట సాయం అందక ఆవేదన చెందుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి చేసిన అభివృద్ధిని ప్రజలు నేడు చెప్పుకుంటున్నారని, మరోవైపు సాగునీరు రాక, చెరువులు నిండక వేసంగి వ్యవసాయాన్ని పడావు పెట్టే పరిస్థితి రైతులకు దాపురించిందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి తప్పు చేశామని భావన అన్ని వర్గాల్లో బలంగా వచ్చిందన్నారు. రానున్నది కేసీఆర్ సర్కారేనని, బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు.

ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

జనగామ చౌరస్తా, నవంబర్ 30 : కలెక్టరేట్ ఆవరణలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోదామును శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తనిఖీ చేశారు. భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్ ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్ చేయాలన్నారు. ఆర్డీవో గోపీరామ్, కలెక్టరేట్ ఏవో మన్సూరీ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వ